# 1 భారతీయత

**నేపథ్యం:** మన జాతీయ గీతం, వందేమాతరం, సారే జహా సే అచ్ఛా మొదలగు దేశ భక్తి గేయాలు- వాటి రచయితల పేర్ల పట్టికను అంతర్జాలం సహాయంతో తయారు చేయండి. భారతీయతను గురించి ఈ పాఠంలో తెలుసుకుందాం.

జనగణమనయని పాడండీ..!
జాతి గౌరవము నిలుపండీ..!
సుజలాం సుఫలాం పలుకండీ..!
పాడి పంటలను పెంచండీ..!





సారే జహాసే పాడండీ..!
సహనశీలురుగా మారండీ..!
గాంధీ బోధలు చదవండీ..!
శాంతి మార్గమున నడవండీ..!

జెండా ఊంఛా పాడండీ..!
జెండాకండగ ఉండండీ..!
వివిధ భాషలు నేర్వండీ..!
భారతీయతను చాటండీ..!



YBHHAU

"దేశమును ప్రేమించుమన్నా!"

## I. వినండి–చెప్పండి.

1. 'వందేమాతరం' గేయాన్ని నేర్చుకొని పాడండి.
2. జాతీయ నాయకుల పేర్లను తెలపండి.
3. మీకు తెలిసిన కొన్ని రాష్ట్రాల పేర్లు, అక్కడ మాట్లాడే భాషలను చెప్పండి.
4. మన జెండాలో ఉండే రంగులేవి ? మధ్యలోని చక్రం దేనిని తెలియజేస్తుంది ?

## II. సంభాషించండి.

1. మన జాతీయగీతమేది ? దానిని రచించినదెవరు ?
2. జెండాలోని ఏ రంగు శాంతిని తెలియజేస్తున్నది ?
3. గాంధీ బోధించినదేమి ?

## III. తెలుసుకోండి–నేర్చుకోండి–రాయండి.

### అ. ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. వేటిని పెంచాలని కవి అన్నాడు ?
2. భారతీయులు ఏ మార్గంలో నడవాలి ?

### ఆ. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.

1. జాతి ———— నిలుపండి.
2. శాంతి ———— నడవండి.
3. వివిధ ———— నేర్వండి.

## IV. భాషను తెలుసుకుందాం.

### అ. జతపరచండి.

1. పాడిపంటలు — అ. చాటండి.
2. గాంధీ బోధలు — ఆ. పెంచండి.
3. భారతీయతను — ఇ. చదవండి.

### ఆ. వ్యతిరేకపదాలు రాయండి.

1. గౌరవము x
2. సహనము x
3. శాంతి x

### ఇ. ఉక్త లేఖనం

1. గాంధీ
2. భారతీయత
3. శాంతి
4. బోధ

### భాషాక్రీడ

నామవాచక పదాలతో అంత్యాక్షరి ఆడుదాం

మామిడి

↙

ఢమరు

↙

రుద్రమ దేవి

↙

విజయవాడ

↙

### ఇ. కింది పట్టికలోని పదాలను కలిపి అర్థవంతమైన వాక్యములను రాయండి.

| | | |
|---|---|---|
| మీరు | పాఠము | వెళ్ళాము. |
| అతడు | తోటకు వెళ్ళి | ఆశ్చర్యపోయారు! |
| వారు | అంత ఎత్తు భవనాన్ని చూసి | చూశావా ? |
| నీవు | పాఠశాలకు | చదవలేదా ? |
| మేము | ఏం చేశారో | పూలు తెచ్చాడా ? |
| | ఎంత పొడుగ్గా | ఉన్నాడో ! |

## V. సమాచార పేటిక తెరుద్దాం.

మన జాతీయ గీతాన్ని, జాతీయ పతాకాన్ని గురించిన సమాచారం అంతర్జాలంలో చదివి తెలుసుకుందాం.

# కాలములు

| జరిగిన పనిని<br>తెలియజేయుకాలము<br>**భూతకాలము** | జరుగుచున్న పనిని<br>తెలియజేయుకాలము<br>**వర్తమానకాలము** | జరుగబోవు పనిని<br>తెలియజేయుకాలము<br>**భవిష్యత్కాలము** |
|---|---|---|
|  |  |  |
| **పాలు తాగెను.** | **పాలు తాగుచున్నది.** | **పాలు తాగబోవుచున్నది.** |
|  |  |  |
| **పుస్తకములు సంచిలో<br>పెట్టెను.** | **పుస్తకములు సంచిలో<br>పెట్టుచున్నాడు.** | **పుస్తకములు సంచిలో<br>పెట్టబోవుచున్నాడు.** |
|  |  |  |
| **పూలను కోసెను.** | **పూలను కోయుచున్నది.** | **పూలను<br>కోయబోవుచున్నది.** |

ఉ.సూ : గేయములను, కవితలను లయబద్ధంగా పాడించండి.